అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 19, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :11 | పేజీలు :05

కిలాడీ దంపతుల అరెస్ట్

- ఒంటరి మహిళలే టార్గెట్
- హన్మకొండ బస్టాండ్‌లో వరుస చోరీలు
- 80.5 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం

05

సురేఖ భరోసా..

వరుసగా రెండో రోజు
ప్రజల నుంచి మంత్రి అర్జీలు..

05

కుంటలో ప్రహారీ!

తన భూమేనని ఎఫ్ టీఎల్ పరిధిలో వందల మీటర్ల పొడవు గోడ

వర్షపు నీటికి అడ్డుగా కుంట ఒడ్డున నిర్మాణం

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని పున్నేలు వద్ద వరంగల్ - ఖమ్మం హైవేకు సమీపంలో గల ఓ కుంట వద్ద బఫర్ జోన్ లో దర్జాగా వెంచర్ నిర్మించిన వ్యక్తి ఇదే కుంట ఫోర్ షోర్ (ఒడ్డు)న కొన్ని వందల మీటర్ల పొడవు ప్రహారీ అక్రమంగా నిర్మించాడు. తన పట్టా భూమి అని చెరువు వెనక వైపున ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టీఎల్) పరిధిలో పక్కాగా ప్రహారీ కట్టాడు. వర్షం కురిసిన సమయంలో వరద నీరు కుంటలోకి రాకుండా మళ్లించేలా అతను ప్రహారీ నిర్మాణం చేపట్టగా అడ్డుకోవాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహించారు. ఒకటి రెండు రోజులు కాదు చాలా రోజులపాటు అధికారుల సాక్షిగా ఈ ప్రహారీ నిర్మాణం జరగటం గమనార్హం. కుంట ముందు భాగంలో కట్టను ఆనుకుని బఫర్ జోన్ లో లేఅవుట్ వెంచర్ నిర్మించిన వ్యక్తి ఇది చాలదనే రీతిలో కుంట వెనుక భాగంలో ఒడ్డున ఎఫ్ టీఎల్ పరిధిలో వరద నీటికి అడ్డుగా ప్రహారీ నిర్మించటం స్థానికులను విస్మయ పరిచింది. కుంట ముందు బఫర్ జోన్ లో వెలిసిన లేఅవుట్ వెంచర్ కు ఎన్ఓసి జారీ చేసిన నీటిపారుదల శాఖ ఇంజనీర్లు కుంట ఒడ్డున అక్రమంగా ప్రహారీ నిర్మాణం జరిగితే పట్టించుకోపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అయితే కుంట ఒడ్డున ప్రహారీ నిర్మించడం అక్రమం అనే విషయాన్ని మాత్రం ఇరిగేషన్ ఇంజనీర్లు అంగీకరిస్తుండటం విశేషం. – అక్షరదర్బార్, హనుమకొండ :

- ఈ పని చేసింది బఫర్ జోన్‌లో వెంచర్ నిర్మించిన వ్యక్తే
- అడ్డుకోవాల్సిన అధికారులు అక్రమ నిర్మాణంపై ప్రేక్షకపాత్ర
- ప్రహారీ తొలగించాలని డీపీఓ, ఆర్డీఓ, తహసీల్దార్ కు లేఖ రాశామన్న ఈఈ
- పున్నేలులో అక్రమ కట్టడాలపై చర్చనీయమైన అధికారుల తీరు

02

అష్ట దిగ్బంధం

- రంగంలోకి పోలీసు, రెవెన్యూ, విజిలెన్స్ బృందాలు
- ఓవర్ లోడ్‌తో వెళ్లకుండా రవాణాశాఖ దాడులు
- ఇసుక అక్రమ రవాణాపై అధికారుల ఉక్కుపాదం
- ఉమ్మ డి జిల్లాలో విస్తృత తనిఖీలు
- ప్రధాన రహదారులపై పలుచోట్ల చెక్ పోస్టులు..
- యశ్వంతాపూర్, నేరెళ్ల వాగును వేర్వేరుగా పరిశీలించిన జనగామ కలెక్టర్, వరంగల్ సీపీ..
- ఇప్పటికే మానుకోట, భూపాలపల్లి జిల్లాల్లో ఎస్పీల సోదాలు

03

కాంగ్రెస్ లేవదు

- మళ్లీ మనదే అధికారం
- ఉప, స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి
- గులాబీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం
- ఏడు నెలల తర్వాత తెలంగాణభవన్‌కు అధినేత
- అట్టహాసంగా బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం
- మీటింగ్‌కు మాజీ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా ..

04

భూపాలపల్లిలో దారుణం

- సామాజికవేత్త రాజలింగమూర్తి హత్య
- కత్తులతో పొడిచి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు
- జిల్లా కేంద్రంలో ఘటన
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

05

బుధవారం
19.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

స్మార్ట్ సిటీ పనులను గడువులోగా పూర్తి చేయాలి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

అక్షరదర్బార్, హన్మకొండ: స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా జీడబ్ల్యూఎంసీ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ ఫేజ్-1లో సీసీ రోడ్, వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులు, 52వ డివిజన్ రాజాజీ నగర్ కల్వర్టు పనులు, నయీంనగర్ లో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, పద్మాక్షి టెంపుల్ రోడ్డు యందు సీసీ రోడ్డు, డ్రైన్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, డీఈలు రవి కిరణ్, అజ్మీరా శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

హన్మకొండలో చిరుత పులి

- విజయలక్ష్మి కాలనీలో సంచారం
- సీసీ కెమెరాలో దృష్యాలు రికార్డు

అక్షరదర్బార్, హన్మకొండ : హన్మకొండలో చిరుత పులి కలకలంరేపింది. కేయూసీ రోడ్డు నుండి రెడ్డిపురం వెళ్లే రోడ్డు విజయ లక్ష్మి కాలనీలో చిరుత సంచరించడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. కాలనీలో చివర ఇంటి ముందు పులి సంచరించినట్లు ఆ ఇంటికి ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు స్థానికులు తెలిపారు. అంతేగాక పులి గాండ్రింపు శబ్దం కూడా విన్నామని ఇంటి యజమాని డాక్టర్ సత్యం తెలిపారు. చిరుత పులి సంచారంతో రెడ్డిపురం చుట్టుపక్కల కాలనీల ప్రజలు భయాందోళకు గురవుతున్నారు.

కలకలం

- పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం
- వరంగల్ కమిషనరేట్ ఎదుట ఘటన

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎదుట ఓ మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన ఓ మహిళపై భూ తగాదా విషయంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచారని ఆరోపించింది. ఈ మేరకు ఫిబ్రవరి 12న సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఈమేరకు హన్మకొండలోని పోలీస్ కమిషనరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నం చేయడం కలకలంరేపింది.

కుంటలో ప్రహరీ!

- వర్షపు నీటికి అడ్డుగా కుంట ఒడ్డున నిర్మాణం
- తన భూమేనని ఎఫ్ టీఎల్ పరిధిలో వందల మీటర్ల పొడవు ప్రహరీ
- ఈ పని చేసింది బఫర్ జోన్ లో వెంచర్ నిర్మించిన వ్యక్తే
- అడ్డుకోవాల్సిన అధికారులు అక్రమ నిర్మాణంపై ప్రేక్షకపాత్ర
- ప్రహరీ తొలగించాలని డీపీఓ, ఆర్డీఓ, తాసిల్దార్ కు లేఖ రాశామన్న ఈఈ
- పున్నేలులో అక్రమ కట్టడాలపై చర్చనీయమైన అధికారుల తీరు

అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని పున్నేలు వద్ద వరంగల్– ఖమ్మం హైవేకు సమీపంలో గల ఓ కుంట వద్ద బఫర్ జోన్ లో దర్జాగా వెంచర్ నిర్మించిన వ్యక్తి ఇదే కుంట ఫోర్ షోర్ (ఒడ్డు)న కొన్ని వందల మీటర్ల పొడవు ప్రహరీ అక్రమంగా నిర్మించాడు. తన పట్టా భూమి అని చెరువు వెనక వైపున ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టీఎల్) పరిధిలో పక్కాగా ప్రహరీ కట్టాడు. వర్షం కురిసిన సమయంలో వరద నీరు కుంటలోకి రాకుండా మళ్లించేలా అతను ప్రహరీ నిర్మాణం చేపట్టగా అడ్డుకోవాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహించారు. ఒకటి రెండు రోజులు కాదు చాలా రోజులపాటు అధికారుల సాక్షిగా ఈ ప్రహరీ నిర్మాణం జరగటం గమనార్హం. కుంట ముందు భాగంలో కట్టను ఆనుకుని బఫర్ జోన్ లో లేఅవుట్ వెంచర్ నిర్మించిన వ్యక్తి ఇది చాలదనే రీతిలో కుంట వెనుక భాగంలో ఒడ్డున ఎఫ్ టీఎల్ పరిధిలో వరద నీటికి అడ్డుగా ప్రహరీ నిర్మించటం స్థానికులను విస్మయ పరిచింది. కుంట ముందు బఫర్ జోన్ లో వెలిసిన లేఅవుట్ వెంచర్ కు ఎన్ఓసి జారీ చేసిన నీటిపారుదల శాఖ ఇంజనీర్లు కుంట ఒడ్డున అక్రమంగా ప్రహరీ నిర్మాణం జరిగితే పట్టించుకోపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అయితే కుంట ఒడ్డున ప్రహరీ నిర్మించడం అక్రమం అనే విషయాన్ని మాత్రం ఇరిగేషన్ ఇంజనీర్లు అంగీకరిస్తుండటం విశేషం.

అనుమతులు లేకుండా

పున్నేలు వద్ద వరంగల్– ఖమ్మం హైవేకు సమీపంలో ఉన్న కుంట ముందు భాగాన బఫర్ జోన్ లో లేఅవుట్ వెంచర్ నిర్మించిన వ్యక్తికి ఇదే కుంట వెనుక వైపున ల్యాండ్ ఉంది. ఆ ల్యాండ్ కింది భాగాన పూర్తిగా కుంట ఒడ్డున ఎఫ్టీఎల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా కొన్ని వందల మీటర్ల పొడవు ప్రహరీ నిర్మించాడు. వరంగల్ మహా నగరం శివారులో ఉన్న పున్నేలు ప్రస్తుతం గ్రామపంచాయతీ. వర్షం కురిసిన సమయంలో కుంటలోకి వచ్చే వరద నీటికి అడ్డుగా రోజుల తరబడి కుంటలో ప్రహరీ నిర్మాణం జరిగితే అడ్డుకోవాల్సిన అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. ఎఫ్టీఎల్ పరిధిలో కుంట ఫోర్ షోర్ లో వెలసిన ఈ ప్రహరీ వరద నీరు కుంటలోకి రాకుండా దారి మళ్లించేలా ఉంది. పెద్దల అండతో అక్రమ కట్టడం దారుడు కుంట ముందు, వెనుక భాగాన ప్రభుత్వ నిబంధనలకు ప్రాతరేస్తూ నిర్మాణాలు చేస్తుండటం స్థానికంగా చర్చనీయమైంది. కుంట ఒడ్డున కొన్ని వందల మీటర్ల పొడవు వెలిసిన ప్రహరీ ఇపుడు స్థానికులను వెక్కిరిస్తుంది. ఈ ప్రహరి వల్ల వరద నీరు కుంటలోకి చేరుకోకుండా దారి మళ్ళితే తమ పరిస్థితి ఏమిటని ఆయకట్టుదారులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలాఉంటే వివిధ శాఖల అధికారులు ఎవరికి వారే తాము బాధ్యులం కాదని చెబుతున్నట్లు కనబడుతుంది.

ప్రహరీ నిర్మాణం అక్రమమే : శంకర్, ఇరిగేషన్ ఈఈ

పున్నేలు వద్ద హైవే సమీపంలో గల కుంట ఫోర్ షోర్ లో ప్రహరీ నిర్మించడం అక్రమం. అనుమతులు లేకుండా నిర్మించిన ఈ ప్రహరీని తొలగించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఆర్డీఓ, స్థానిక తహసిల్దార్ కు లేఖలు రాశాం. ఇక్కడ బఫర్ జోన్ పరిధిలో ఉన్న వెంచర్ లోని ప్లాటును ఎవరైనా ఉంటే వారు నష్టపోతారు. వెంచర్ ఎదుట మత్తడి నీరు ప్రవహించే వాగులో ఆక్రమంగా వేసిన బోరును కూడా పరిశీలించాం. చర్యలు తీసుకుంటాం.

నాలా(వాగు)లో బోరు

కుంట ముందు, వెనక అక్రమ కట్టడాలు చేపట్టిన వ్యక్తి కుంట ముందు బాగాన మత్తడి వైపున బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన లేఅవుట్ వెంచర్ ఎదుట గల ముత్తడి నీరు ప్రవహించే ఇరిగేషన్ ఛానల్ (వాగు)లో ఏకంగా బోరు వేశాడు. ముత్తడి మీరు ప్రవహించే ఇరిగేషన్ ఛానల్ ధ్వంసం చేయడమే కాకుండా అదే వాగులో ముత్తటికి ఎదురుగానే ఈ బోరు కనబడుతున్నప్పటికీ అధికారులెవరు పట్టించుకోవడం లేదు. వాగులో అక్రమంగా వెలిసిన బోరు ప్రస్తుతం వినియోగంలో ఉండటం గమనార్హం. దీంతో ఇక్కడ అధికారుల తీరుపై సర్వత్ర చర్చ జరుగుతుంది. రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో

తాగునీటి సమస్య తలెత్తకుండా

చర్యలు తీసుకోవాలి

- జెడ్పీ సీఈవో పురుషోత్తం

అక్షర దర్బార్, కేసముద్రం : వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని జడ్పీ సీఈవో పురుషోత్తం పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కేసముద్రం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఎండలు అధికం గా ఉండటంతో గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడే అవకా శం ఉందన్నారు.నీటి సమస్య రాకుండా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసు కోవాల న్నారు. ప్రతి రోజు అధికారులు గ్రామాలను సంద ర్శించి నీటి సమస్యలను పరిశీలించాలన్నారు. అదేవి ధంగా పశువులు సైతం ఎండాకాలంలో నీటికోసం ఇబ్బందులు పడతాయని గ్రామాలలో నీటిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి,మిషన్ భగీరథ ఏఈ అనూష,సూపర్డెంట్ సత్య ప్రకాష్,పవన్,కృష్ణ,వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్

భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, రేగొండ: పదవ తరగతి ఫలితాలు భవిష్యత్తు లక్ష్యాలకు మార్గదర్శకాలు అని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఆయన రేగొండ మండలంలోని కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థు లతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయని విద్యార్థులు ఆలోచించకుండా భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని, నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకో వచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మనోరమ తది తరులు పాల్గొన్నారు.

ఇసుక రీచులలో పర్యటిస్తున్న జనగామ కలెక్టర్, వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అష్టదిగ్బంధం

- రంగంలోకి పోలీసు, రెవెన్యూ, విజిలెన్స్ బృందాలు
- ఓవర్ లోడ్‌తో వెళ్లకుండా రవాణాశాఖ దాడులు
- ఇసుక అక్రమ రవాణాపై అధికారుల ఉక్కుపాదం
- ఉమ్మడి జిల్లాలో విస్తృత తనిఖీలు
- సీఎం ఆదేశాలతో క్షేత్రస్థాయిలోకి పరుగులు
- ప్రధాన రహదారులపై పలుచోట్ల చెక్ పోస్టులు..
- యశ్వంతాపూర్, నేరెళ్ల వాగును వేర్వేరుగా పరిశీలించిన జనగామ కలెక్టర్, వరంగల్ కమిషనరేట్ సీపీ..
- ఇప్పటికే మానుకోట, భూపాలపల్లి జిల్లాల్లో ఎస్పీల సోదాలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఇసుక అక్రమ రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీసు, రెవెన్యూ, విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగాయి. వాహనాలు ఓవర్ లోడ్‌తో వెళ్లకుండా రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలోని ప్రధాన రహదారులపై పలుచోట్ల పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి గస్తీ ముమ్మరంచేశారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఆకేరు వాగు పరిసర ప్రాంతాలను కొద్ది రోజుల కింద మానుకోట ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించిన సంగతి తెలిసిందే. మొన్న భూపాలపల్లి జిల్లాలో ఎస్పీ కిరణ్ ఖరే ఇసుక ర్యాంప్‌లను తనిఖీ చేశారు. ఈక్రమంలోనే తాజాగా నేడు జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ యశ్వంతాపూర్ వాగును, కమ లాపూర్ మండలంలోని నేరెళ్ళ వాగును సీపీ పరిశీలిం చారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులను వదలొద్దని సిబ్బందిని ఆదేశించారు. అంబాల చెక్‌పోస్టును తనిఖీ చేసిన సీపీ..సీఎం ఆదేశాలతో ఇసుక అక్రమ రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇటీవల మహ బూబాబాద్ ఎస్పీ రాంనాథ్ కేకన్ జిల్లాలోని నర్సింహుల పేట, చిన్నగూడూరు మండలాల్లో ప్రవహిస్తున్న ఆకేరు వాగును పరిశీలించగా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి శివారులోని ఇసుక ర్యాంప్‌లను తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మొన్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే జిల్లాలోని పలు ఇసుక ర్యాంపులను పోలీసులతో కలిసి పరిశీలించారు. ఈక్రమంలోనే ఇవాళ బుధవారం జనగామ జిల్లాలోని యశ్వంతాపూర్ వాగును డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తనిఖీ చేశారు. మరోపక్క.. హన్మకొండ జిల్లా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సీపీ తనిఖీ చేశారు. కఠిన చర్యలు : కలెక్టర్ రిజ్వాన్ బాషా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని యశ్వంతా పూర్ వాగును డీసీపీ రాజ మహేంద్రనాయకత్ కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదన్నారు. ఇసుక, వాగుల్లోని ఒండ్రుమట్టి తరలింపును అరికట్టేందుకు వాగుల్లోకి వెళ్ళే దారుల్లో ట్రెంచ్‌లు తవ్వి ట్రాక్టర్లు వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రఘునాథపల్లి మండలం, కోమల్ల టోల్ గేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించి కట్టుదిట్టమైన నిఘాతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం రఘునాథపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పర్యవేక్షించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీవో గోపీరాం, తహసీ ల్దార్ మోహిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి

యువకుల చేయూత

అక్షర దర్బార్, కేసముద్రం: నడివాడ గ్రామానికి చెందిన పంగ యాకన్న ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.కాగా విషయం తెలుసుకున్న కల్వల గ్రామంలోని హరిజనవాడకు చెందిన యువకులు మంగళవారం నాడు బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని రూ.65,169 ఆర్థిక సహాయంగా అందించారు. అనంతరం యువకులు మాట్లాడుతూ... కల్వల గ్రామానికి చెందిన కందిపాటి సునీత అనే ఆడబిడ్డ నడివాడలో భర్తను కోల్పోయి కుటుంబ పోషణ ఇబ్బంది పడుతు న్నారని,తమ వంతు సహాయం చేశామన్నారు. కార్య క్రమంలో యువకులు పోడేటి దినేష్,ఆరేపు అనూఫ్,వేల్పుల యాకన్న,జల్లె హరీష్,ఆరెపు చంటి,ఆరెపు నరేష్,బొడ్డ మల్లేష్,దాసరి నరేష్,ఆరేపు నవీన్,మూరగుండ్ల పృథ్వి,నర్రా రత్నం,జల్లె మహేష్,ఆరేపు మల్లేష్,కందిపాటి ఉపేందర్, మునికుంట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేసిన యువకులు

మెగా కంటి వైద్య శిబిరం

అక్షర దర్బార్, చెన్నారావుపెట : చెన్నారావుపేట మండల కేంద్రంలో శంకర కంటి హాస్పటల్, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా బుధవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిం చారు. శిబిరానికి 126 మంది బాధితులు హాజరు కాగా వైద్యులు పరీక్షల అనంతరం 62మందికి కంటి ఆపరేషన్ సూచించారు. వీరికి హైదరాబాద్ లోని శంకర హాస్పటల్లో ఫ్రీ గా కంటి ఆపరేషన్ చేపిస్తా మని వైద్యులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ సరోజ, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ రామ్మూర్తి నర్సంపేట కో ఆర్డినేటర్ పాలడుగుల శివ, చెడుపాక వెంకన్న ఫైనాన్స్ మేనేజర్ బరిగేల రాజ్ కుమార్ పాల్గొన్నారు

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉదిత్ రాజ్ ను కఠినంగా శిక్షించాలి : బీఎస్పీ

అక్షర దర్బార్, మహబూబాబాద్ : బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూపీ కాంగ్రెస్ నాయకుడు ఉదిత్ రాజ్ ని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం బీఎస్పీ అత్యవసర స్థాయి సమావేశం హోలీయా దాసరి బజార్ లో నిర్వ హించగా శివరాజ్ మాట్లాడుతూ.. మాయావతి తల తీసేయాలని మాట్లాడటం బహుజనులను, మహిళలను అవమానించడమేనని అన్నారు. 2018లో నాటి బీఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు జై ప్రకాశ్ సింగ్ రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తక్షణమే మాయావతి తనను బీఎస్పీ నుండి సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఉదిత్ రాజ్ ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి గుగులోత్ నరేష్ నాయక్ , కమిటీ సభ్యులు దార్ల రమేష్ , గుంటేటి శ్రీనివాస్,ఎస్ కె మౌలానా, శ్రీ కుమార్, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కాంగ్రెస్ లేవదు

- మళ్లీ మనదే అధికారం
- ఉప, స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి
- గులాబీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం
- ఏడు నెలల తర్వాత తెలంగాణభవన్‌కు అధినేత
- అట్టహాసంగా బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం
- మీటింగ్‌కు మాజీ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా..

మాట్లాడుతున్న మాజీ సీఎం కేసీఆర్

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ తదితర అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఇగ లేవదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఇంత తొందరగా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనుకోలేదని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం ప్రతి సంవత్సరం పెరిగిందని, కానీ ప్రస్తుతం మాత్రం ఆదాయం పడిపోతుందని ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని, ఉప ఎన్నికలతోపాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని కేసీఆర్ సూచించారు. కాగా.. 7 నెలల విరామం తరువాత పార్టీ కార్యాలయానికి కేసీఆర్ రావడంతో నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మరోపక్క ఈ మీటింగ్‌కు మాజీ మంత్రులు మల్లారెడ్డి, గంగుల కమలాకర్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు డుమ్మాకొట్టడం చర్చనీయాంశమైంది.

ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ..

బీఆర్ఎస్ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని కేసీఆర్ తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలన్నారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు కేసీఆర్ తెలిపారు.

మహాశివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయండి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మహా శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో మహాశివరాత్రి వేడుకలపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26న కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహా శివరాత్రి వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం మహా శివరాత్రి గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మత్స్య శాఖ అధికారి అవినాష్, దేవస్థానం ఈఓ మహేష్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ సభలో పాల్గొన్న సందీప్

కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం

నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

అక్షర దర్బార్, నర్సంపేట: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులకు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ హాజరై మాట్లాడారు. నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు, కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని తెలిపారు.

శివ కల్యాణం పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కోటగుళ్లలో శివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈ నెల 26న (బుధవారం) మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గణపురం మండలంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రీ శివకళ్యాణ మహోత్సవంకు సంబంధించిన పోస్టర్ ను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అంతకు ముందు ఎమ్మెల్యే కోటగుళ్ళను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో కోటగుళ్ళకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లాలోనే ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

నాగుర్ల పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండల కేంద్రంలో తోర్నే శంకరరావు అనారోగ్యంతో మృతి చెందగా మాజీ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు అరె సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ, రాష్ట్ర నాయకుడు జండా రాజేష్, నడికుడ ఆరె సంఘం మండల అధ్యక్షుడు లోకటి నగేష్, ఉపాధ్యక్షుడు లోకటి శ్రీనివాస్, రైతు రక్షణ కమిటీ మండల అధ్యక్షుడు వాంకే రాజు, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రాకేష్, మోకిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి

నర్సంపేట బస్ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

మాట్లాడుతున్న నర్సంపేట బస్ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

అక్షర దర్బార్, నర్సంపేట: ఆర్టీసి నర్సంపేట డిపో సిబ్బంది, ఉద్యోగులు ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆధాయాన్ని సమాకుర్చడానికి కృషి చేయాలనీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి అన్నారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు నర్సంపేట డిపో లో ఫవర్ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి ఉద్యోగులకు సలహాలు పలు సూచనలు చేసారు. ఈ తరగతులను పర్యవేక్షణ చేసిన వరంగల్ రిజియన్ డిప్యూటీ ఆర్ ఎం ఈ కేశరాజు భాను కిరణ్ , నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేందుకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని మరియు ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ గారు, ఎం ఎఫ్ ప్రభాకర్ , ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, సేఫ్టీ వార్డెన్ బాబు, ఎడిసి మల్లికార్జున్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people

బుధవారం
19.02.2025
www.aksharadarbar.com

సురేఖ భరోసా..

వరుసగా రెండో రోజు ప్రజల నుంచి అర్జీలు..

అక్షరదర్బార్, హన్మకొండ: అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ హనుమకొండ రాంనగర్‌లోని నివాసంలో వరుసగా రెండో రోజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. వారి సాధకబాధకాలను మంత్రి సురేఖ విన్నారు. పరిష్కార నిమిత్తం మున్సిపల్, రెవెన్యూ తదితర విభాగాలకు చెందిన అధికారులతో మాట్లాడారు. అవసరార్థులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ భరోసా ఇచ్చారు.

అదుపు తప్పిన ట్రాక్టర్..

మహిళ మృతి

అక్షర దర్బార్,తొర్రూరు: శుభకార్యానికి వెళ్తూ ట్రాక్టర్ అదుపుతప్పి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. అదనపు ఎస్సై రాంజీ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం...నెల్లికుదురు మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామ శివారు బోటీ మీది తండాకు చెందిన భానోత్ మంజుల (30) అనే మహిళ రాయపర్తి మండలంలోని సన్నూరు శివారు సుభాష్ తండాకు శుభకార్యానికి వెళ్తూ మడిపల్లి శివారు సోమారపుకుంట తండా మూలమలుపు వద్ద ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల అదుపుతప్పి గుంతలోకి దూసుకెల్లడంతో మంజుల తల మరియు చాతిపై నుండి ట్రాక్టర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి పాప (9) బాబు (7) సంవత్సరాలు ఉన్నారు. మృతురాలి భర్త గతంలోనే చనిపోవడం జరిగిందని తెలిపారు.

కిలాడీ దంపతుల అరెస్ట్

- ఒంటరి మహిళలే టార్గెట్
- హన్మకొండ బస్టాండ్ లో వరుస చోరీలు
- 80.5 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం

అక్షరదర్బార్, హన్మకొండ: రద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకోని వారి మెడల్లో బంగారు అభరణాలు దొంగిలిస్తున్న భార్యాభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ దంపతులను నుండి సుమారు ఏడు లక్షల యాభై వేల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీని చెందిన భార్యభర్తలు బొంత జ్యోతి (30), బొంత కిషన్ (37) ఇరువురు రోజు కూలీ పనిచేసే వారు. అప్పును చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోకపవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్‌ఫారంపై వున్న బస్సు ఎక్కే ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు సిద్ధపడ్డారు. చోరీలో భాగంగా ఈ ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణికులు ఎక్కే ద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లోపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా నిలబడి వుండే సమయంలో భార్య మహిళల మెడల్లోని బంగారు అభరణాలు చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు. ఇదే రీతిలో ఈ దంపతులు ఈనెలలో హనుమకొండ బస్టాండ్‌లో మూడు చోరీలకు పాల్పడ్డారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేశారు. అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఆడ్మిన్ ఎస్.ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్.ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్ళు మహేష్, వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్‌ను ఏసీపీ అభినందించారు.

జబర్దస్త్ రాజమౌలి కి

డాక్టరేట్ ప్రదానం

సన్మానించిన సిపిఐ నాయకులు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : హాస్య నటుడు జబర్దస్త్ ఫేం రాజమౌళికి న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా బుధవారం రాజమౌళిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా మ్యూజిక్ డైరెక్టర్ బోలేషావలి, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారధి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాజమౌళికి డాక్టరేట్ రావడం చాలా ఆనందగా ఉందని అన్నారు. కార్యక్రమంలో విజయసాయిరెడ్డి పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా చిల్డ్రన్ పార్క్ లో అడ్వెంచర్ కయాకింగ్

అక్షరదర్బార్, వరంగల్: ఖిలా వరంగల్ మధ్యకోటలో గల ఏకశిలా చిల్డ్రన్ పార్క్‌లో అడ్వెంచర్ యాక్టివిటీస్‌లో భాగంగా సామాజికవేత్త, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, ప్రఖ్యాత పర్వతారోహకురాలు పడమటి అన్వితారెడ్డితో కలిసి కయాకింగ్‌లో పాల్గొన్నారు. నేడు గుండు చెరువు సుందర పరిసరాల్లో కయాకింగ్ శిక్షణ నిర్వహించగా, ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజికవేత్త ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. కాయాకింగ్ లాంటి అడ్వెంచర్ యాక్టివిటీస్ పిల్లల్లో ధైర్యం, సమయస్ఫూర్తి, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంచేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అన్వితారెడ్డి మాట్లాడుతూ.. ఈ తరహా అడ్వెంచర్ యాక్టివిటీస్ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని అన్నారు. తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్న పడమటి అన్వితారెడ్డి, పర్వతారోహణ ద్వారా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ముందుకు సాగిన అనుభవాలను ఆమె వివరించారు.

అడ్వెంచర్ కయాకింగ్ లో పాల్గొన్న ఈవీ శ్రీనివాస రావు, అన్వితా రెడ్డి

టోల్ ఫ్రీ నంబర్ 1912

- విద్యుత్ సమస్యల పరిష్కారానికి 24/7 అందుబాటులో..
- ములుగు కలెక్టర్ దివాకర టిఎస్

అక్షరదర్బార్, ములుగు: విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా 1912 టోల్ ఫ్రీనంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఈ నంబర్ 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వరం పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

మండల ఆధికారుల ఫోన్ నంబర్లు

1) ములుగు	: 9440814942
2) మల్లంపల్లి	: 8333923909
3) వెంకటాపూర్	: 9440814859
4)గోవిందారవపేట	:9440814857
5)తాడ్వాయి	:7901678229
6)ఏటురానాగరం	:9440814867
8)కన్నాయిగూడెం	:7901678232
9)మంగపేట్	:9440814941
10)వాజేడు	:9440159490
11)వ.వెంకటాపూర్	:944081475

భూపాలపల్లిలో దారుణం

- సామాజికవేత్త రాజలింగమూర్తి హత్య
- కత్తులతో పొడిచి చంపిన దుండగులు
- జిల్లా కేంద్రంలో కలకలం

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దారుణం జరిగింది. 15వ వార్డు మాజీ కౌన్సిలర్ సరళ భర్త, సామాజికవేత్త నాగబెల్లి రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. అంబేద్కర్ సెంటర్ సమీపంలో బస్టాండ్ రోడ్డులోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదుట రెడ్డి కాలనీకి వెళ్లే క్రాస్ వద్ద బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాజలింగమూర్తిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. బైక్ పై వెళ్తున్న రాజలింగమూర్తిపై దాడి చేసి కత్తులతో పొడిచారు. తీవ్రంగా గాయపడిన రాజలింగమూర్తిని పోలీసులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వెల్లడించారు. గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడవటం వల్ల రాజలింగమూర్తి మృతి చెందినట్లు భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ వెల్లడించారు. దుండగులను వెంటనే గుర్తించి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతుడు రాజలింగమూర్తికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. రాజలింగమూర్తి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మరి కొందరు బీఆర్ఎస్ నేతలపై కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. స్థానికంగా వివిధ అంశాలపై కూడా రాజలింగమూర్తి కోర్టును ఆశ్రయించారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915